# విశాలాంధ్ర కృష్ణా జిల్లా

## మొవ్వ కళాశాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ

**విశాలాంధ్ర-కూచిపూడి:** జూనియర్ కళాశాలలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రెండో సంవత్సరం విద్యార్థులుకు నిర్వహిం చిన లెక్కలు-2, బోటనీ, సివిక్స్ పరీక్షా కేంద్రాలను విజయవాడ నుంచి ఇద్దరు సభ్యులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. ఈ కళాశాలలో 235 మంది విద్యార్థులకు ఆరుగురు హాజరైనట్లు సి.ఎస్. కే. కిరణ్ కుమార్, డీఓఎల్ హిరణ్మయి తెలిపారు.

## జగన్ ఫొటోకు క్షీరాభిషేకం

**విశాలాంధ్ర-కూచిపూడి:** రాష్ట్రంలోని దేవాలయాలలో కొనసాగించే పాలక మండళ్లలో నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధిని కూడా ఒకసభ్యునిగా నియ మించనున్నామని, ప్రకటించటంతో పాటు రాష్ట్రంలోని 610 దేవాలయాల్లో కులవృత్తిలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కనీస వేతనంగా రూ.20 వేలు ఇచ్చేందుకు అంగీకరించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ, ఆయన చిత్రపటానికి మంగళవారం మొవ్వ బస్టాండ్‌లో క్షీరాభిషేకం చేశారు. మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొమ్మూరి సాంబయ్య(ముతామేస్త్రి) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణా జిల్లా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం డైరెక్టర్ మల్కాపురం కనకారావు ముఖ్యఅతిథిగా పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సామాజిక వర్గ అధికార ప్రతినిధి ప్రాకర్ల వేణుబాబు, ఉయ్యూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నిడుమోలు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ లోప్రయాణికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## అంగన్‌వాడీల్లో పోషణ్ పక్వాడ ప్రారంభం

**విశాలాంధ్ర-కూచిపూడి:** స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 15 రోజులు పాటు జరిగే పోషణ అభియాన్ కార్యక్రమం మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని జగజ్జీవన్ రావు నగర్ (మొవ్వ) లోప్రారంభించారు. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులు ప్రోటీన్స్ అధికంగా గల చిరుధాన్యాలు వినియోగించుకుని బలవర్ధకంగా తయారవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వాటి ప్రాముఖ్యతను వెల్లడి చేశారు. ప్రతి ఒక్కరు తమ ఇంటివద్ద గల ఖాళీ ప్రదేశాలలో ఆకు కూరల తోటలను చిరుధాన్యాల తోటలను పెంచుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిల్లలలో రోగ నిరోధక శక్తులుపెరగడానికి ప్రతిరోజు మెనూ ద్వారాఅందించే భోజనాల్లో పోషకాలు అధికంగా ఉండే పదార్థాలనే అందజేయిస్తున్నారని వివరించారు. ప్రాజెక్టు సిడిపిఓ పి భానుమతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యురాలు జి మౌనిక, సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా, అంగన్వాడికార్యకర్తలు బి ఝాన్సీ, జి లక్ష్మి, కె మల్లి,జి ఎన్ గోపి, ఎన్ నాగమల్లేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంకు అండగా ఉంటాం

**విశాలాంధ్ర-గుడివాడ:** రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంగర సామాజిక వర్గానికి చెందిన కర్నాటి రాం బాబును విజయవాడలోని ఇంద్రకీలాద్రి అమ్మవారి దేవస్థానం చైర్మన్‌గా నియ మించడం హర్షణీయమని ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు గుళ్లపల్లి శ్రీనివాసరావు, గజ్జల నారాయణ, నక్క వెంటకటేశ్వరరావు, కర్నాటి శివ అన్నారు. మంగళవారం స్థానిక కవిరాజ కళామందిరం సమీపంలో సంగర కార్యాలయంలో సంగర సామాజిక వర్గ 2023 క్యాలండర్‌ను అవిష్కరించారు. గండికోట గోపికృష్ణ, కగ్గా వెంకటేశ్వరరావు, రెడ్డి అంకాలు, ఇబ్బా వెంకీ, కాటారి ప్రసాద్ పాల్గొన్నారు.

## 22న ఉగాది వేడుకలు

**విశాలాంధ్ర-గుడివాడ:** శ్రీశోభకృత్ నామ ఉగాది మహోత్స వేడుకలను బ్రాహ్మణ సేవ సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధ్యక్షా, కార్య దర్శులు వఠెం ఎం.పి.బి కుమార్, (చిట్టి), జోన్నవిత్తుల జయరామ్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శంకరమఠంలో విలేకరులతో మాట్లాడుతూ ఉగాది పురస్కరించుకుని బంటుమిల్లిరోడ్డులోని శ్రీవీరాంజనేయ దేవస్థానం ప్రాంగణంలో సాయంత్రం 5గం॥ 45ని॥ల నుంచి బ్రాహ్మణ సేవా సమితి, గాయత్రి వేద విద్వత్‌సభ, పట్టణ వైదికస్మార్త పురోహిత సంఘం, అర్చక సమాఖ్య సంఘం, శంకర వాగ్దేవి స్మార్త పురోహిత సంఘల అధ్వర్యంలో వివిధ కార్యక్రమలను నిర్వహిస్తామన్నారు.

## కోడిపందేల శిబిరంపై మెరుపు దాడి

**విశాలాంధ్ర-బంటుమిల్లి:** మండలంలో ఎవరైనా కోడిపందేలు, జూదం, అసాంఘిక కార్యక్రమలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బంటుమిల్లి స్టేషన్ ఎస్‌ఐ పైడిబాబు హెచ్చరించారు. మండలంంలోని పెందురు గ్రామంలో కోడిపందేలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి నుంచి రూ.1100 /-, ఒక మోటార్ సైకిల్, ఒక కోడి, ఒక కత్తి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ పైడిబాబు మంగళవారం పాత్రికేయులకు తెలిపారు.

## హోంగార్డు కుటుంబానికి చెక్కు అందజేత

**విశాలాంధ్ర-మచిలీపట్నం:** ప్రమాదవశాత్తు మరణించిన హెూంగార్డ్ జె నాగరాజు కుటుంబానికి గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ ద్వారా రాబడిన 10 లక్షల 50, వేల రూపాయల చెక్కును ఆయన సతీమణి జె. వీరమ్మకి జిల్లా ఎస్పీ పి.జాషువా జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో, వివిధ ప్రమాదకర పరిస్థితిలో ఎంతోమంది సిబ్బందిని కోల్పోతున్నామని, వారి మరణం పోలీస్ శాఖకు తీరని లోటన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న నేరుగా సంప్ర దించవచ్చని, తోడుగా మేమున్నామని నాగరాజు కుటుంబానికి భరోసా ఇచ్చారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
వుయ్యూరు మెయిన్ బ్రాంచి, కృష్ణా జిల్లా

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యాథాతథ స్థితి"లో ఇ-వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీలో అమ్ముటకు నిర్ణయించినారు.

| ఋణగ్రహీత & అకౌంట్ నెం. | వాహనం & మోడల్ | వాహనం నెం | రిజర్వు ధర / ఇయమ్‌డి |
|---|---|---|---|
| షేక్ ముస్తాన్ బి & షేక్ రసూల్ 35940303835 | Maruthi Swift Dzire-VDI BSIV | AP16 DD7596 | రిజర్వు ధర: రూ. 3,80,000/- ఇయమ్‌డి: రూ. 38,000/- |

ఇ-వేలం తేదీ & సమయం: 29-03-2023, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
బిడ్ సమర్పించుటకు ఆఖరు తేదీ & సమయం: 27-03-2023 సా॥ 4.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/-ల గుణింపుతో ఆన్‌లైన్లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు: 1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) వాహనముల తనిఖీ కొరకు మరియు ఇతర వివరములకు సంప్రదించవలసిన నెంబరు : 9949985579, తేది. 27.03.2023. 5) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌దే మాత్రమే. 6) ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్, వుయ్యూరు బ్రాంచి, కృష్ణా జిల్లా, మొబైల్ నెం. 7670939955 నందు మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ సి1 ఇండియా లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం.9848182222 నందు సంప్రదించవచ్చును. ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ "Branch Manager, Vuyyuru Branch, Krishna District" పేరున తీయవలెను.

తేది: 21.03.2023 ప్రదేశం: వుయ్యూరు — సం/- అధీకృత అధికారి, వుయ్యూరు బ్రాంచి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# విద్యార్థులకు రాగిజావ పంపిణీ

**విశాలాంధ్ర-మచిలీపట్నం:** తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించగా, కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ లో మంగళవారం పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఆర్టీసీ రీజనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ కంటిపూడి కవిత పాల్గొని విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ తాహేరా: సుల్తానా, ఐసీడీఎస్ పీడీ ఎస్. సువర్ణ, డిఎంఅండ్ హెచ్‌ఓ డా.గీతాబాయి, డిఆర్ డిఏ పీడీ పిఎస్ఆర్.ప్రసాద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, స్థానిక కార్పొరేటర్ సతీష్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

**పెదపారుపూడి:** మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా ఆ గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగిజావ అందించారు. వైసీపీ మండల కన్వీనర్, ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, ఎంఈఓ బి. శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ పాతూరి శిరీష, హెచ్ఎం పి. రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**కోడూరు:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడిపిల్లలకు పౌష్ఠకాహారము అందించటమే జగనన్న లక్ష్యం అని కోడూరు జెడ్.పి.సి.యాదవరెడ్డి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరు ముద్ద మెనులో రాగిజావను చేర్చగా మండలంలో పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలో జెడ్.పి.సి.యాదవరెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. కోడూరు పీఏసీఎస్ అధ్యక్షుడు పరిశె మాధవరావు, ఎంపీటీసీ తిమ్మన నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

**గన్నవరం:** జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు బెల్లంతో కూడిన "రాగిజావ" పంపిణీ కార్యక్రమం మంగళవారం ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గన్నవరం జడ్పీటిసి అన్నవరపు ఎలిజిబెత్ రాణి, గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ప్రధానోపాధ్యాయులు ఎం వి సుబ్బారావు అధ్యక్షత వహించారు. విద్యా కమిటీ చైర్మన్ కందుల రాజేష్ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ నాన్నారావ్ సి ఆర్ పి దుర్గ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కూచిపూడి:** జగనన్న గోరుముద్ద లో భాగంగా వారంలో మూడు రోజులు పాటు మధ్యాహ్న భోజనానికి ముందు ప్రోటీన్లు కలిగిన రాగి జావ(మాల్ట్)ను పాఠశాలల్లో మంగళవారం నుంచి పంపిణీలు ప్రారంభించారు. ప్రతి వారంలో మంగళ, గురు, శనివారాలలో ఈ జావను పంపిణీ చేస్తారు. దీనిలో భాగంగానే కూచిపూడి లోనిశ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో, ఎన్.ఎం. ఆఫ్ కూచిపూడి, డి ఎం ఆఫ్.కూచిపూడి పాఠశాలల్లోసర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల హెచ్ఎం అన్నే లక్ష్మీ కుమారి, ఎలిమెంటరీ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ కళ,ఎం నాగరాజు, వైస్.సర్పంచ్ కైల లక్ష్మి, వైయస్సార్సీపి కన్వీనర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్స్, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు. మండలంలోని 59 పాఠశాలల్లో 3600 మందికి పంపిణీ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ఎస్. శివశంకరరావు తెలిపారు. భట్ల పెనుమర్రు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్రహ్మణ్యేశ్వర ఆధ్వర్యంలో ఎంపీపీ కొండేటి ఇందిరప్రారంభించగా పెదపూడి ఎంపీ యూపీ పాఠశాలలో హెచ్ఎం జి ఉషారాణి పర్యవేక్షణలో సర్పంచ్ తాతా రజిని నిర్వహించారు. వీరితోపాటు సీఆర్పీలు తాతా సమర్పణ రావు, కంచర్ల ఆంజనేయులు, పంది కృష్ణార్జునరావు, సిహెచ్. హిమజ, చీలి నాగరాజు, సిహెచ్ శ్రీమన్నారాయణలు తమ క్లస్టర్ పరిధిలోని పాఠశాలలలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తో పాటుపాల్గొన్నారు.

**విస్సన్నపేట టౌన్:** విస్సన్నపేట మండలంలో గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభించారు. విస్సన్నపేట జడ్పీ పాఠశాలలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి విద్యార్థులకు రాగిజావ అందజేశారు. వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జావ పంపిణీ ప్రారంభించారు. విస్సన్నపేట మెయిన్ మండలపరిషత్తు పాఠశాలలో రిటైర్డు ఉపాధ్యాయుడు బాదర్ల వెంకటేశ్వరరావు విద్యార్థులకు రాగిజావ తాగేందుకు అనువుగా గ్లాసులు వితరణగా అందించారు.

**నందిగామ:** నందిగామ మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్దల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, ఐత వరం జడ్పీలో మాజీ హెూంమంత్రి వసంత నాగేశ్వరరావు, జెడ్పిటిసి గాదెల వెంకటేశ్వరావు, ఎంపీటీసీ సభ్యుడు అన్నం పిచ్చయ్య రామ రెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ అరుణకుమారి సొసైటీ చైర్మన్ లగడపాటి వీరయ్యలు ప్రారంభించారు. పాఠశాలల హెచ్ఎం లు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**పెడన:** జగనన్న గోరుముద్దలో మరో పోషక ఆహారం చేరుస్తూ బడి పిల్లలకి ఉదయం పూట రాగిజావ అందించే కార్యక్రమాన్ని మంగళవారం పెడన బట్ట జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంత్రి జోగి రమేష్ లాంఛనంగా ప్రారంభించి విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్ల జోష్నారాణి, పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, యువ నాయకులు జోగి రాజీవ్ ప్రసంగించారు. ఉప విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు సభకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంఈఓ మెటీల్డా రాణి, ఎంపీడీవో సుబ్బారావు, తహసిల్దార్ మధుసూదనరావు, కమిషనర్ మల్లవరపు అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఏ. జయలక్ష్మి వార్డ్ కౌన్సిలర్ పిచ్చుక సతీష్, విద్యా కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా( కడప) పలువురు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## గన్నవరంలో డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

**విశాలాంధ్ర-గన్నవరం:** గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవం జరిగింది. గన్నవరం ప్రియాంక నర్సింగ్ హోం డాక్టర్ నెమలపురి శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఈ నిరంతర సేవలు ఎంతో ప్రశంసనీయమని డాక్టర్ శ్రీనివాస రావు అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, ప్రియాంక హాస్పిటల్ అధినేత లంకా రాజశేఖర్ పూజిత, షామిలా, క్రాంతి ప్రసన్న, హారిక, జయంతి, ప్రదీప్, స్పందన బాలలు తల్లిదండ్రులు, స్పెషల్ ఎడ్యుకేటర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్వోను విడుదల చేయాలి

**విశాలాంధ్ర-గుడివాడ:** వీఆ ర్వోపై మహిళా కానిస్టేబులు దాడి చేసి విఆర్ఓపై కేసులు పెట్టడం దారుణమని మహిళా కానిస్టేబుల్‌ను అరెస్టు చేయా లని జిల్లా విఆర్ఓ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు కోసూరి అర్జునరావు, డివిజన్ అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద విఆర్ఓ అసోసియేషన్ అధ్వర్యంలో పోలీసులు తీరును ఖండిస్తు ఆర్‌డివోకు విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా కానిస్టేబుల్ రామదేవి, విఆర్ఓ అనిల్‌కి మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు ఏకపక్ష చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. విఆర్ఓలు. రెవెన్యూ, ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి 'పర్యావరణహిత పెన్నులు'

**విశాలాంధ్ర-కూచిపూడి:** కృష్ణాజిల్లా స్థాయిలో నిర్వహిం చిన వ్యవస్థాపక మనస్తత్వ అభి వృద్ధి కార్యక్రమం (ఈఎస్‌డిపి ఎక్స్‌పో 2022-23)లో భాగంగా పెదముత్తేవి శ్రీ లక్ష్మీ పతి స్వామి సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పర్యావరణహిత పెన్నులు అంశం రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొల్లా మాధవి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ అంశం ఈనెల 28న విజయవాడ ఎనికెపాడులో హెూటల్ మధువన్లో రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ఈ పెన్నులలో పర్యావరణానికి కాలుష్యం లేని పదార్థాలను వినియోగించి తయారుచేసిన విద్యార్థులు వల్లాది మల్లేశ్వరి, కందుల రామ సీత, మాచవరపు మేరీ జోత్స్నలను, గైడ్ టీచరు గానున్న జీవశాస్త్ర సైన్స్ ఉపాధ్యాయిని కొల్లూరి రాణిలను అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ మమ్ముక్షుజన మహాపీఠాధిపతి ముక్తేవి సీతారాం అభినందించారు.

## వైసీపీ నేతలకు మతిభ్రమించింది

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** రాష్ట్రంలో వైసీపీ నేతలకు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు చూచి మతి భ్రమించి ఏమి చేస్తున్నారో వారికి వారి నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియటంలేదని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార రాజా అన్నారు. కపిలేశ్వరపురం లో రెండవ రోజు రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు ఆర్బికే లకు ధాన్యంతోలి పైకము ఇవ్వట్లేదని నెత్తినోరు కొట్టుకుంటున్నా దాని ఆలోచనా లేదని అన్నారు.కౌలు రైతులు డబ్బులు బ్యాంకు లో పడక నాన అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తాతినేని శివరాంబ్రహ్మం కొల్లిపర వెంకటేశ్వరరావు లంక ఫణీంద్ర చిగురుపాటి జగదీశ్ జక్కా శ్రీనివాసరావు అలీ తదితరులు పాల్గొన్నారు

## రాగజావ పంపిణీ

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు అందజేస్తున్న జగనన్న గోరుముద్దలో భాగంగా మంగళవారం నుంచి రాగిజావ చేరిందని కపిలేశ్వరపురం సర్పంచ్ నాగమణి అన్నారు. మరో యంపిటిసి కె.అంక కుమారి సి.ఆర్.పి. పి.రవి తేజ ఎ.శ్రీహరి వైసిపి నాయకులు వీర్ల శ్రీను జి.కోటేశ్వర రావు మైనారిటీ సెల్ నాయకుడు సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలు కాలరాస్తున్న వైసీపీ

**విశాలాంధ్ర-బంటుమిల్లి:** టీడీపీ శాసనసభ్యులపై వైసిపి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నిరసన తెలియజేసారు .రాష్ట్ర అసెంబ్లీ చరిత్ర లో సోమవారం అసెంబ్లీ లో జరిగిన సంఘటన చాలా దురదృష్ట కరం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొల్లా వెంకన్న ఆవేదన వ్యక్తంచేశారు .తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల మీద, వైసిపి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాడి చేయడం దుర్మార్గం అన్నారు . అది కాక ఒక దళిత ఎమ్మెల్యే మీద చేయి చేసు కోవటం దళితులను అవమాన పరచినట్లు అని అన్నారు.రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా దళిత ఎమ్మెల్యే పై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయటం ప్రజాస్వామ్యం నకు మాయని మచ్చ అని అన్నారు .అసలు ఈ రాష్ట్రం లో రౌడీ రాజ్యం,దుర్మార్గపు పనులకు వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు పూనుకుని ప్రజాస్వామ్య విలువలను కాల రాస్తూ న్నారు . ఈ కార్య క్రమంలో నియోజక వర్గ మహిళా అధ్య క్షురాలు కరుణా జ్యోతి ,ఎస్ సి నాయకులు ఆ కునూరి రత్నం, నాయకులు పాలడుగు వేంకటేశ్వర రావు,భూపతి రమేష్,దాసరి ఏడుకొండలు,సుధాకర్,ఎండీ నజీర్, అంగర రంగనాథ్,ఎండీ నూరు, తదితరులు పాల్గొన్నరు

## మన హక్కులను మనమే కాపాడుకుందాం

**విశాలాంధ్ర-మచిలీపట్నం:** ఉద్యోగుల సమ స్యలపై ఉద్యమిచ్చి మన హక్కులను సాధించుకోవాలని ఏపీ జేఏసీ అమ రావతి ట్రెజరర్ మురళీకృష్ణ నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాల యంలో ఏపీ జేఏసీ అమరావతి ప్రచారంలో భాగంగా మచిలీపట్నం విచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి లో చట్టబద్ధంగా సిఫారసు చేసిన పిఆర్సి కమిషనర్ సిఫారసులను కాదని, అధికారులు కమిటీ వేసి పదవ పిఆర్సి లోనే ప్రయోజనాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. ఏ రాష్ట్రంలోని విధముగా మన జిపిఎఫ్ సొమ్ము అత్యవసరం, అనారోగ్య కారణాలకు కూడా చెల్లించని కారణంగా అనేకమంది వడ్డీ కి డబ్బులు బయట తీసుకొచ్చి అధిక వడ్డీలు చెల్లించలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇవే కాక ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వానికి లికిత పూర్వకంగా సమస్యలు విన్నవించడం జరిగిందని, కానీ నేటికీ పరిష్కరించడం లేదని మనందరం ఇప్పటికైనా ఒకటే మన సమస్యలు పరిష్కరించుకోవాలని అందుకు అందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగస్తులు అందరూ నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పామర్తి శ్రీనివాసరావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం తనిఖీ

**విశాలాంధ్ర-గుడివాడ:** గుడివాడ అగ్నిమాపక కేంద్రాన్ని రీజినల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలు జరిగినప్పుడు వాటి తీవ్రతను తగ్గించేందుకు ఏ విధంగా విధి నిర్వహణ చేయాలని అనే అంశంపై అవగాహన కలిగించడం జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రత ఎక్కువ కాకుండా ఉండేందుకు హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది స్పందించవలసిన తీరును తెలిపారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జె. ఆంజనేయులు, లీడింగ్ ఫైర్‌మాన్ యు. శ్రీనివాసరావు, కె. సంజీవరావు. తదితరులు పాల్గొన్నారు.

## ఓటీఎస్‌తో పేదలకు నిశ్చింత: జోగి

**విశాలాంధ్ర-పెడన:** జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఓటిఎస్) ద్వారా పేదలకు నిశ్చింత కల్పిస్తున్నామని వారిపై రుణభారాన్ని పూర్తిగా తొలగిస్తున్నామని మంత్రి జోగి రమేష్ తెలిపారు. మంగళవారం పెడన పట్టణం మార్కెట్ కమిటీ కార్యాలయసమావేశమందిరంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో 65 మంది గృహ లబ్దిదారులకు క్లియర్ టైటిల్ తో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను మంత్రి జోగి రమేష్ అందించారు. ఓ టీ యస్ (జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం) ద్వారా లబ్దిదారులకు అన్ని రకాలుగా వారి గృహాలు మీద సంపూర్ణ హక్కులు కల్పిస్తామని మంత్రి జోగి రమేష్ స్పష్టం చేశారు.ఇక ఓటిఎస్ పథకం గురించి మంత్రి వివరిస్తూ గతంలో అధిక వడ్డీలకు పేదలు దళారుల దగ్గర సొమ్ము తెచ్చుకొని ఎంతోనష్టపోయారని, అయితే ఈ ఓటీఎస్ పట్టాల ద్వారా ఇప్పుడు ఇంటి అవసరాలకు తనఖా పెట్టుకోవచ్చని, అంతేకాకుండా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వన్ టైం సెటిల్మెంట్ పథకం పేరుని ఇప్పుడు జగనన్న సంపూర్ణ గృహ కు పథకంగా మార్చి గతంలో ఇల్లు కట్టుకొని వాటిని కారణాంతరాలవల్ల అమ్మేసుకున్నవారు ఆ ఇంటిని వెనక్కి తీసుకునే విధంగా ఈ పథకం రూపొందించారని రమేష్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బళ్ల జ్యోత్స్న రాణి, వైస్ చైర్మన్లు ఎండీ ఖాజా శ్రీమతి బైలపాటి జ్యోతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు బందారు మల్లి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎమ్మార్వో మధుసూదన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

## కోటపైగా జరిమానాలు వసూలు చేసిన గుడివాడ రైల్వే టీటీఈ

**విశాలాంధ్ర-గుడివాడ:** 2022-23 ఆర్థిక సంవత్సరంలో సిటిఐ గుడివాడ స్క్వాడ్ అధికారి ఎమ్ జె మాథ్యూస్ అత్యధికంగా టిక్కెట్ తనిఖీ ఆదాయాలు రూ.1.02 కోట్లు సాధించి రికార్డ్ సృష్టించినట్లు డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ స్క్వాడ్‌లో చీఫ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎమ్.జె మాథ్యూస్ టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారి వద్ద నుండి, సక్రమంగా ప్రయాణిస్తు అన్-బుక్ చేయని సామానుల ద్వారా రూ. 1,02,35,710/- జరిమానాలు వసూలు చేశారన్నారు. మ్యాథ్యూస్ కృషి ఫలితంగానే టిక్కెట్ చెకింగ్ సిబ్బందిలో విజయవాడ డివిజన్ వార్షిక సంవత్సరంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. గడిచిన వార్షిక సంవత్సరంలో టికెట్ లేని ప్రయాణికులపై 5810 కేసులు బుక్ చేసి రూ.61,02,080 పెనాల్టీగా, అన్ బుక్ సామానుతో ప్రయాణిస్తున్న వారిపై 6900 కేసులు నమోదు చేసి రూ.41,33,630 జరిమానాను ఆయన వసూలు చేసి ఆదర్శ వంతమైన పనితీరు, అంకితభావాన్ని ప్రశంసించారు.


**బహిరంగ ప్రకటన**

నాక్లయింటు అయిన M/s.టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లి. (TCHFL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మంది కీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు కృష్ణా జిల్లా, ఉయ్యూరు(మం),ముదునూరుగ్రామ కాపురస్తులు సింగంశెట్టి శ్రీకాంత్, తండ్రి. పిచ్చయ్యగారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని దిటో మండల కాపురస్తురాలు జాపట్ల వెంకటేశ్వరమ్మ గారి వద్ద నుండి ది.20-02-2023న విక్రయ బయానా అగ్రిమెంటు పొంది సదరు ఆస్తిపై ఋణము కొరకు నాక్లయింటును సంప్ర దించియున్నారు. సదరు ఆస్తి జాపట్ల వెంకటేశ్వరమ్మగారు ది.03-12-2018న విక్రయ దస్తావేజు నెం.4389/2018 గా యస్.యార్.ఓ ఉయ్యూరు నందు క్రయం పొందియున్నారని సదరు ఆస్తికి చెందిన లింకు దస్తావేజు 1304/2012 యస్.ఆర్.ఓ. ఉయ్యూరు గల దస్తావేజు పోయినదని అట్టి ఆస్తిని సదరు సింగంశెట్టి శ్రీకాంత్ గారు విక్రయ బయానా అగ్రిమెంటు ద్వారా పొంది నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై మంజూరు చేయు ఋణముపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియచేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:కృష్ణాజిల్లా డి॥, ఉయ్యూరు సబ్.డి॥ &(మం), ఉయ్యూరు శివారు గండిగుంట గ్రామ పంచాయతీ ఏరియా నందు చేరిన ఉయ్యూరు రెవెన్యూ గ్రామం తాలూకు రీ.సర్వే నెం.1071రులో చ.గ.190.7లు నివేశన స్థలము నందు నిర్మించబడిన డోర్ నెం.1-23/1రుగా గల ఆర్.సి.సి కప్పు గల భవంతికి హద్దులు.తూర్పు:పంచాయతీ రోడ్డు,అ.34లు, దక్షిణం: అ.12లు వెడల్పుగల జాయింటుదారి,అ.49.4లు, పడమర: సుంకర సరిత గారి ఆస్తి,అ.36.6లు, ఉత్తరం:విశ్వనాధ అంజనేయులు గారి ఆస్తి,అ. 49.4లు.

**సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్**
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ.సెల్: 9949533987
విజయవాడ, తేది: 21-03-2023

## పోషకాహార ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-తిరువూరు:** పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఇంటింటి పోషణ సంబరాలు తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మంగళ వారం ప్రారంభమయ్యాయి. స్థానిక పాత పోస్టాఫీసు అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషకాహార ఆవశ్యకతపై జరిగిన అవగాహన ర్యాలీని సీడీపీవో జీ సత్యవతి ప్రారంభించారు. ఏప్రిల్ 3 వరకు జరిగే పోషణ్ పక్వాడా కార్యక్రమాల్లో గర్భిణీలు, బాలింతలు, పాలిచ్చే తల్లులకు వ్యాధినిరోధక శక్తిని పెంచే సిరిధాన్యాల ఉపయోగాలను అంగన్వాడీ కేంద్రాలలో వివరించడం జరుగుతుందని సీడీపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో జీ ఝాన్సీ, సూపర్వైజర్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతపై నిర్లక్ష్యం వద్దు

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్):** రైలు ప్రయాణికులకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించటం తోపాటు భద్రతా చర్యలు ఇంకా పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అరుణ్ కుమార్ జైన్ అధికారులకు సూచించారు. రైల్వే జీఎం మంగళవారం విజయవాడ విచ్చేసిన సందర్భంగా డివిజనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో డివిజనల్ పనితీరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్, ఏడీఆర్ఎం డి.శ్రీనివాసరావు( మౌలిక సదుపాయాలు) శాఖాధికారులు డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి వివరించారు. నంతరం జీఎం అధికారులతో మాట్లాడుతూ ఈ ఆర్థిక సం.లో డివిజన్ అనుకున్న లక్ష్యాలను సాధించి మరింత ముందుకు సాగుతున్నందకు వారిని అభినందించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇదే జోరును కొనసాగించాలని టీమ్‌కు సూచించారు. డివిజన్‌లోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన లూర్ధుమాత మహోత్సవాలు

**విశాలాంధ్ర-వీరులపాడు:** పరిశుద్ధ లూర్ధుమాత 74వ వార్షిక మహోత్సవములు బోడవాడ-జమ్మవరం గ్రామాలలో మంగళవారంతో ముగిశాయి. ఫాదర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గన్నవరం విచారణకు చెందిన ఫాదర్ పసల తోమాసు చే దివ్య బలిపూజ కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభించారు. సాయంత్రం గుంటి జోసఫ్ తంబి చే "బీద లాజరు" ఏకపాత్రాభినయం నాటకాన్ని ప్రదర్శించారు. ది మేరీ ఫ్రాన్సిస్ నాట్యమండలి వారిచే "దావీదు విజయం" అనే బైబిలు పౌరాణిక నాటకం ప్రదర్శించారు.

## నీటిబొట్టును దుర్వినియోగం చేయొద్దు

**విశాలాంధ్ర-మైలవరం:** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మైలవరం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం రాజాపేటలోని బాలికల హాస్టల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. మైలవరం మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ , జూనియర్ సివిల్ జడ్జి షేక్ శిరీన్ ముఖ్యఅతిథిగా హాజరై ఇప్పుడు ఉన్నటువంటి ప్రతి నీటి బొట్టు కూడా చాలా విలువైందని దాన్ని దుర్వినియోగం చేయవద్దని చెరువుల, నదుల ద్వారా తాగునీరు మొత్తం కలుషితమై ఉందని ,1992వ సంవత్సరం ఐక్యరాజ్యసమితి మార్చి 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం గా జరుపుకోవాలని పిలుపునిచ్చింది అని ప్రజలను చైతన్యవంతం చేసే అందుకే ఈ సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు.

## ఘనంగా నారా దేవాన్ష్ పుట్టినరోజు

**విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం:** నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలను మూలపాడు గ్రామంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి గరికపాటి శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గరికపాటి శివ గ్రామంలోని పార్టీ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. గంజి నరసింహారావు, జొన్నలగడ్డ వాసు, జటిపిటి మహాలక్ష్మి, మూరకొండ నాగేశ్వరరావు, గంజి ఏసుబాబు, నిమ్మగడ్డ శేఖర్, వెంకీ హరికృష్ణ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షకు 47,857 మంది హాజరు

**విశాలాంధ్ర-విజయవాడ:** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం మాథ్స్-2ఎ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు కృష్ణాజిల్లాలో 17,022 హాజరుకావల్సి ఉండగా 16,645 మంది పరీక్ష రాశారు. ఎన్టీఆర్ జిల్లాలో 31,212 మంది హాజర య్యారు. రెండు జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆర్ఐవో రవికుమార్ తెలిపారు.

## చాక్లెట్ ఫ్లేవర్‌లో మిల్లెట్ హార్లిక్స్

**విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్):** ప్రముఖ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, హార్లిక్స్‌లో కొత్త రుచిని పరిచయం చేసింది. చాక్లెట్ ఫ్లేవర్‌లోని మిల్లెట్ హార్లిక్స్ అనేది హార్లిక్స్ ఉత్పత్తుల శ్రేణికి కొత్త చేరిక కాగా, దక్షిణాదిలోని అన్ని మార్కెట్లలో దీనిని విడుదల చేశారు. చాక్లెట్ ఫ్లేవర్‌లోని మిల్లెట్ హార్లిక్స్ ఈ సూపర్ గ్రెయిన్‌తో హెచ్‌యుఎల్ మొదటి ఉత్పత్తి కాగా, దీన్ని ఫింగర్ మిల్లెట్ (రాగి), జొన్న (జోవర్), ఫాక్స్‌టైల్ మిల్లెట్ (కొర్రలు), పెరల్ మిల్లెట్ (సజ్జలు) వంటి పలు రకాల చిరుధాన్యాలతో తయారు చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**విశాలాంధ్ర-తిరువూరు:** మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించడానికి అవసరమైన మెలకువలు పాఠశాల హెచ్‌ఎం జీ ఆదిలక్ష్మి విద్యార్థులకు తెలిపారు. గ్రామ సర్పంచ్ వీ కృష్ణవేణి, ఉపాధ్యాయులు రాం ప్రదీప్, సుదర్శన్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రాము, శోభ, రామాచారి, ప్రసన్న, రాంబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్ కె నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.


### గ్రామ పంచాయతీ కార్యాలయం- పెనుగంచిప్రోలు

పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేది : 22-03-2023

ఎన్.టీ.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, **పెనుగంచిప్రోలు** గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు **(అనగా ది. 01-04-2023 నుండి 31-03-2024) వరకు** సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు **ది. 28-03-2023 తేది ఉదయం 11:00 గంటల వరకు** స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పనిపేరు | వ్యక్తుల సంఖ్య | టెండరు ధరావత్తు మొత్తం |
|---|---|---|---|
| 1. | స్వీపరు | 30 | రూ.1000/- |
| 2. | ఎలక్ట్రిషియన్ | 2 | రూ.1000/- |
| 3. | ట్రాక్టర్ డ్రైవర్ | 6 | రూ.1000/- |
| 4. | ట్యాంక్ ఆపరేటర్ | 3 | రూ.1000/- |
| 5. | పైప్‌లైన్ ఫిట్టర్ | 2 | రూ.1000/- |

గమనిక : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగియుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడదు.

సం/- శ్రీమతి వేల్పుల పద్మకుమారి, సర్పంచ్, పెనుగంచిప్రోలు

సం/- జి. శ్యాం కుమార్, పంచాయతీ కార్యదర్శి, పెనుగంచిప్రోలు


# మైనర్‌కు న్యాయం చేయండి: ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ

**విశాలాంధ్ర-విజయవాడ క్రైం:** మైనర్ బాలికకు న్యాయం చేయాలేని సీఐ ఉమర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత మహిళ సమాఖ్య డిమాండ్ చేసింది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నగర మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, నగర నాయకులు దుర్గాసి రమణమ్మ, బీ.శాంత, భాగ్యలక్ష్మిలు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ కాంతి రాణాను కలిసి వినతి పత్రం అందజేశారు. భవానిపురంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉంటున్న ఓ న్యాయవాది కుమార్తె దగ్గర్లోని పార్క్ లో ఆడుకుంటుండగా అదే కాలనీకి చెందిన వ్యక్తి లైంగికంగా వేధించాడు. దీంతో అదే రోజు రాత్రి న్యాయవాది పాపని తీసుకొని భవానిపురం పోలీస్ స్టేషన్‌కు 10గంటలకు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాత్రి 12:30 వరకు బాలిక, తండ్రిని స్టేషన్ లో కూర్చోబెట్టి ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయపోగా తిరిగి సదరు న్యాయవాదిపై ఐపిసి సెక్షన్ 354 కింద లైంగిక వేధింపులకు కేసు నమోదు చేశారు. పోలీసుల రాజకీయ ఒత్తిడిలతోనే ఈ విధంగా వ్యవహరించారన్న ఆరోపణ వినిపిస్తున్నాయని, బాలికపై వేధింపులకు పాల్పడిన వ్యక్తి గొల్లపుడికి చెందిన ఓ వైసీపీ నేత అనుచరుడని ఆ కారణంగానే ఈ కేసును పక్కదారి పట్టించారని తెలుస్తుందని పేర్కొన్నారు. మైనర్‌కు న్యాయం చేయని సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని పోలీస్ కాంతి రాణాను కోరారు. సీపీ సానుకూలంగా స్పందించారు.

## భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట:** సర్దార్ భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం కావాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ జగ్గయ్య పేట పట్టణ కార్యదర్శి జుంజుబోయిన శ్రీనివాస రావు అన్నారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అధ్వర్యంలో అమర వీరుల స్ఫూర్తి వారోత్సవాలు సందర్భంగా జగ్గయ్య పేట పట్టణంలో పాఠశాలల్లో స్వాతంత్ర్య ఉద్యమం-భగత్ సింగ్ జీవిత చరిత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జగ్గయ్య పేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ యంద్రపల్లి భాను, సీపీఐ నియోజక వర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, ఏఐవైఎఫ్ నాయకులు రాకేష్, కిషోర్, సంజయ్,ప్రశాంత్,భీమా, అభిషేక్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక):** షడ్రుచుల సమ్మేళనంతో తెలుగు లోగిళ్లలో కొంగొత్త శోభను తీసుకువచ్చే శ్రీ శోభకృత్ నామ సంవత్సరం జిల్లా ప్రజలకు పాడి పంటలు, సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలను తెలిపారు. ఉగ అంటే నక్షత్ర గమనం అని, ఆది అంటే ఆరంభం అని ఇదే ఉగాదికి అర్థమన్నారు. వేపపూత, చింతపడు, కొత్తబెల్లం, మామిడికాయ, కారం, ఉప్పులను మిలితం చేసి తయారు చేసే ఉగాది పచ్చడి స్వీకరించే అదృష్టం భారతీయలకే సొంతమన్నారు. ఉగాది పచ్చడి శరీరాన్ని వజ్ర సమానం చేస్తుందని వైద్య శాస్త్రం చెబుతుందన్నారు. వసంతాగమనంతో ప్రకృతి ముస్తాబై ఆకుపచ్చని పొదరిల్లు, పూల పులకరింత, ఆమని రాకతో వెల్లు విరిచే ప్రకృతి అయిన తెలుగు నూతన సంవత్సరం ప్రజలకు కొత్త శోభను అందించాలని ఆకాంక్షించారు.

## డ్రైన్లను పరిశీలించిన కమిషనర్

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్:** నగరంలోని 55, 56 డివిజన్లలోని వించిపేట నైజం గేటు, కంసాలి పేట, పాత రాజరాజేశ్వరీపేట, న్యూ రాజరాజేశ్వరీపేటలోని మేజరు అవుట్ ఫాల్ డ్రెయిన్లను జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం పరిశీలించారు. ఆయా డివిజన్లలో పారిశుధ్య నిర్వాహణ, డ్రెయిన్లలో మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించారు. వించిపేట నైజం గేటు ప్రాంతంలో మేజర్ డ్రెయిన్‌లో మురుగునీటి పారుదల తీరును, కన్వేయర్ బెల్ట్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఈ పర్యటనలో 55, 56 డివిజన్ల కార్పొరేటర్లు పూర్ణచంద్రరావు, చలపతిరావు, సిటీ ప్లానర్ ప్రసాద్, ఈఈ నారాయణమూర్తి, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలాంటి నష్టం లేకుండా పరిహారం-జేసీ

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక):** గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణ భూ సేకరణలో రైతులకు ఎలాంటి నష్టం లేకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ తెలిపారు. విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూ సేకరణకు సంబంధించి విజయవాడ రూరల్ రాయనపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం జేసీ రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆభూ యజమానుల నుండి భూమికి సంబంధించి అంగికార పత్రాలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో సేకరించిన భూములకు రైతులకు ఎటువంటి నష్టం లేకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ రైతు నష్టపోకుండా పరిహారం చెల్లిస్తామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో భూ సేకరణ విభాగం సూపరింటెండెంట్ సీహెచ్.దుర్గాప్రసాద్, విజయవాడ రూరల్ తహశీల్థార్ పీ.జాహ్నవి, డిప్యూటి తహశీల్థార్ ఏ.రాజేష్ పాల్గొన్నారు.

## పీహెచ్‌సీకి నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సర్టిఫికెట్

**విశాలాంధ్ర-కంచికచర్ల:** మండల కేంద్రమైన కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఈ ఏడాది నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్ లభించింది. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్ కు ఎంపిక చేశారు. ఈ మేరకు సంబంధిత మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ విశాల్ చౌహన్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమాచారం అందించారు. గత కొద్ది రోజుల క్రితం ఎన్ క్యూ ఏ ఎస్ ప్రోగ్రాం కింద ప్రత్యేక బృందాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి క్వాలిటీ సర్టిఫికెట్ ను అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ పి డి, లాబరేటరీ, లేబర్ రూమ్ ఐపిడి, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం, జనరల్ అడ్మినిస్ట్రేషన్ అంశాలను అధ్యయనం చేసి స్టాండర్డ్స్ సర్టిఫికెట్ను అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ మధురిమ లను విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీ రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం సుహాసిని లు అభినందించారు. కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ ఎస్యురెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.


### గ్రామ పంచాయతీ కార్యాలయం- మూలపాడు

ఇబ్రహీంపట్నం మండలం, ఎన్టీఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేది : 21-03-2023

ఎన్.టీ.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, **మూలపాడు** గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై **ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు** పంచాయతీ పనులను చేయుటకు, పంచాయతీ కార్యదర్శిగారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే **ది. 25-03-2023 తేది ఉదయం 11:00 గంటలకు** సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు **మధ్యాహ్నం 1.00 గంటలకు** హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్‌ను గ్రామపంచాయతీలో జమకట్టి రసీదును దరఖాస్తునకు జత చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరములు | కాలము | ధరావత్తు చెల్లింపు |
|---|---|---|---|
| 1. | ట్యాంక్ ఆపరేటర్‌కి, మోటర్స్ రిపేరు పనులకు -1 | ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు | రూ.1000/- |
| 2. | పారిశుద్ధ్యం పని, ఆఫీసు స్వీపరు పనులకు - 2 | | రూ.2000/- |
| 3. | వీధి దీపముల రిపేరుకి -1 | | రూ.1000/- |
| | మొత్తం 4 | | |

**గమనిక : గతంలో పనులను చేయువారికి ముందుగా ప్రాధాన్యం ఇవ్వబడును.**

సం/- శ్రీమతి సి.హెచ్. భూలక్ష్మి, సర్పంచ్, మూలపాడు

సం/- శ్రీమతి డి.రాణి, పంచాయతీ కార్యదర్శి, మూలపాడు


## నేడు ఉగాది పురస్కారాల ప్రదానం

**విశాలాంధ్ర-విజయవాడ:** మల్లాది వేంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందించనున్నట్లు ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 9 గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆస్థాన సిద్ధాంతి కప్పగంతుల సుబ్బరామ సోమయాజుల వారిచే పంచాంగ శ్రవణం, విష్ణు సహస్రనామ పారాయణం కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, వేద పండితులచే వేదాశీర్వచనం ఉంటుందని పేర్కొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** బీఆర్‌టీఎస్ వాకర్స్ క్లబ్, డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం సింగ్‌నగర్‌లోని మాతృదేవోభవ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఆకలితో ఉన్న వృద్దులకు ఆకలితీర్చలని, సామాజిక బాధ్యత అలవరుచుకోవాలని బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ కమిటీ పిలుపునిచ్చింది. అనంతరం వృద్దులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, కొండాయగుంట రాము, గుర్రం ఏడుకొండలు, మందా రాము, వి.గురునాథం,వి.కోటేశ్వర రావు,ఫణిరాజు, కనకాల ప్రసాద్ తదితరులు పాల్గొనగా, అన్నదానానికి దాతగా వ్యవహరించిన వై. రామకృష్ణ వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా సీఆర్పీల సంఘం ఎన్నిక

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** ఎన్టీఆర్ జిల్లా సీఆర్పీల సంఘం కార్యవర్గం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ మేరకు నూతన కార్యవర్గం జాబితాను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కాశి ప్రకటించారు. సంఘం అధ్యక్షునిగా బూదరపు గోపాలరావు(మైలవరం), ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీనివాసరావు(విజయవాడ రూరల్) ఎన్నికయ్యారు. కోశాధికారిగా రాంప్రసాద్ (జగ్గయ్యపేట), గౌరవాధ్యక్షునిగా బూరుగు వెంకటరత్నం(విస్సన్నపేటలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాంప్రసాద్(వత్సవాయి), నూకరాజు (చందర్లపాడు), రవికుమార్(వీరులపాడు), అచ్చారావు(గంపలగూడెం), రమణ(విస్సన్నపేట)లను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా నాగపండు (ఎ.కొండూరు), కృష్ణారావు(తిరువూరు), గోపాలరావు(పెనుగంచిప్రోలు), బడేమియా(కంచికచర్ల), హేమరాజ్(జి.కొండూరు)లు ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాశి ప్రకటించారు.

## రాష్ట్ర ఉమ్మడి సదస్సు జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్):** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ న్యూఢిల్లీ పిలుపు మేరకు సిపిఎస్ రద్దు, కాంటాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ తదితర ఏడు డిమాండ్ల సాధనకై దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈనెల 26న విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయా లని ఎన్జీవో నాయకులు పిలుపునిచ్చారు.మంగళవారం గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి, పశ్చిమ కృష్ణ ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు ఏ. విద్యా సాగర్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, కాంటాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ అంశాలతో పాటు ఉద్యోగుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ చేపడామన్నారు.విశాఖపట్నంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంబం అవుతుందన్నారు.ఉద్యోగస్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షలు వై. ప్రసాద్ యాదవ్, కోశాధికారి రంగారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జానకి రాంప్రసాద్, కృష్ణారెడ్డి, రంజిత్‌కుమార్ నాయుడు, శివప్రసాద్, తులసి, జిల్లా కోశాధికారి సతీష్ పాల్గొన్నారు.

## హెచ్‌ఎం లైంగిక వేధింపులు... తల్లిదండ్రుల దేహశుద్ధి

**విశాలాంధ్ర-విజయవాడ క్రైం:** విజయవాడ రూరల్ మండలం, షాబాదలో విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేసిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకి తల్లిదండ్రులు దేశశుద్ధి చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. విజయవాడ నగరానికి అతి సమీపంలోని జక్కంపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని షాబాద ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న కట్టా రామ్‌సాయి (51) మద్యం సేవించి పాఠశాలకు రావడమే కాకుండా నాలుగు, ఐదు తరగతులు చదివే బాలికలను ఒక గదిలో ఉంచి, వారిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిం చాడు. ఆ సమయంలో ఇద్దరు బాలికలు తెలివిగా బయటకు వచ్చి విష యాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు స్కూల్ వెళ్లి ప్రధానో పాధ్యాయుడు రామ్‌సాయికి దేహశుద్ధి చేసి, పాఠశాలలోని ఒక గదిలో బంధించారు. అనంతరం ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులకు కూడా తెలియజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి (డి ఇ ఓ) సివి రేణుక ఆదేశాల మేరకు మండల విద్యాశాఖాధికారి ఎ వెంకటరత్నం షాబాద పాఠశాలకు వెళ్లి ఘటనపై విచారణ జరిపారు. పాఠశాల జరిగిన ఘటన వాస్తవమేనని నిర్ధారణ కావడంతో ఆయన డి ఇఓ రేణుకకు నివేదిక పంపించారు. కాగా, అప్పటికే తల్లిదండ్రులు దేహశుద్ధి చేసిన హెచ్‌ఎం సాయిని తల్లి దండ్రులు విజయవాడలోని దిశ పోలీసులకు అప్పగించారు. విచారణ అనంతరం పోలీసులు హెచ్ ఎంపై కేసు నమోదు చేశారు. ఇదిలా వుండగా, అసలు హెచ్ ఎం రామసాయి స్కూల్‌కు సక్రమంగా రావడం లేదనే విషయం బయటకు వచ్చింది. ఆయన తన స్థానంలో వేరొకరిని నియమించి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## రైల్వే టెన్నిస్ డబుల్స్ విభాగంలో గోల్డ్

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్):** 68వ ఆల్ ఇండియా ఇంటర్ రైల్వే టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో టెన్నిస్ డబుల్స్ విభాగంలో గుంతకల్ డివిజన్ డిసిఎం కె. రాజేంద్ర ప్రసాద్,డివిజనల్ ఉద్యోగి శ్రీనివాసరావు బంగారు పతకాన్ని సాధించారు. సికింద్రాబాద్‌లో జరిగిన 68వ ఆల్ ఇండియా ఇంటర్ రైల్వే టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో టెక్నీషి యన్, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ టెన్నిస్ డబుల్స్ సీనియర్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు.

# విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

## భద్రాచల సీతారాములకు తలంబ్రాలు

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు:** తిరుపతమ్మ అమ్మవారి ఆలయం నుంచి మంగళవారం భద్రాచలం సీతారామ చంద్రుల కల్యాణానికి గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించారు. కల్లూరి శ్రీవాణి, సూర్య కుమారి, నవనీత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మునేటికి వరద ప్రవాహం

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెనుగంచిప్రోలు మునేటికి వరద ప్రభావం మొదలైంది. దీంతో అప్రమంతమైన అధికారులు. తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద మునేటిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న వ్యాపార దుకాణాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి. స్థానిక ఎస్ ఐ. హరి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## ప్రముఖులకు పురస్కారాలు

**విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్:** కళామంజరి సాంస్కృతిక సేవా సంస్థ, సి రామమోహనరావు కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఘంటసాల సంగీత నృత్య కళాశాలలో సంగీత, సాహిత్య, నృత్య, నాటకోత్సవంగా జరిగిన ఉగాది వేడుకల కార్యక్రమంలో కళామంజరి విశిష్ట రత్న పురస్కారాల ప్రదానం జరిగింది. అనేక రంగాల నుంచి ఎ బి ఆనంద్, రాళ్ళబండి శ్రీరామమూర్తి, జక్కుల ప్రేమ్ జీ, నోరి నారాయణమూర్తి, వేమూరి నాగేశ్వరశర్మ, పివిఆర్ శివశర్మ, పి ప్రసూన రామన్, ఎన్ సి హెచ్ లక్ష్మి, పి లక్ష్మి తులసి, బొర్ర వెంకటనారాయణ, ఎం శశికుమారి, జె శరణ్య లకు పురస్కారాలను ప్రదానం చేశారు. కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేయగా సభాధ్యక్షులుగా డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్త, అతిథులుగా గోళ్ళ నారాయణరావు, విఎన్‌డిఎస్ఎస్ మూర్తి, బొగ్గరపు వెంకట సత్యనారాయణ, నిడుమోలు రమా సత్యనారాయణ తదితర ప్రముఖులు విచ్చేసి సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను శ్లాఘిస్తూ, ఉగాది ప్రాముఖ్యతను వివరిస్తూ పురస్కార స్వీకర్తలను అభినందిస్తూ ప్రసంగించారు. ప్రారంభంలో సాంస్కృతిక కార్యక్రమాలు శ్రోతలనలరించాయి. పర్యవేక్షణ చివుకుల హరగోపాల్, పివిఎల్ నృసింహం పర్యవేక్షించారు. వి భాస్కర్ సభ నిర్వహణ చేశారు.

## పరిటాలలలో ప్రపంచ నీటి దినోత్సవం

**విశాలాంధ్ర-కంచికచర్ల:** మండలంలోని పరిటాల గ్రామ సచివాలయంలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ హరే రామ్ నాయక్ మాట్లాడుతూ నీటి వనరులు కాపాడుకోవడంలో యువత, గ్రామస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు, గ్రామంలో నీటి నాణ్యత సరఫరాలో ఎఫ్‌టికే కిట్ ద్వారా నీటి నాణ్యతా ప్రమాణాలు, ఫలితాలు గురించి వివరించారు. సెక్రెటరీ మీరావలి, డి పి ఏమ్ యు కోఆర్డినేటర్స్ రామక్రిష్ణ, నాగేశ్వర రావు, ప్రోగ్రామ్ మేనేజర్ రామ శేష చార్యులు, హార్ట్ ఎన్జీవో సిబ్బంది హరిక, లక్ష్మీ, ప్రసాద్, లక్ష్మణ్, రామచంద్ర రావు,శివ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల పరిశీలన

**విశాలాంధ్ర-గంపలగూడెం:** బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల నిర్వహణ నిమిత్తం జాతీయ పర్యవేక్షణ బృందం టీం కోఆర్డినేటర్ రాము నేతృత్వంలో ముగ్గురు సభ్యుల బృందం మండలంలోని ఆర్లపాడు , సుబ్బాల గ్రామాలను మంగళవారం నాడు సందర్శించారు .గ్రామాల పారిశుధ్య నిర్వహణ, పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ పరిశీలన గావించారు. చెత్త నుండి సంపద కేంద్రాలను, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ గావించారు. ఈ కార్యక్రమంలో ఆర్లపాడు గ్రామ సర్పంచ్ కూరాకుల. త్రివేణి, ఎంపీటీసీ గడ్డం. మరియమ్మ, ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి, ఈ వోపిఆర్డి. బాబురావు, గ్రామ కార్యదర్శి విజయవర్ధన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు రామ్ కో సిమెంట్స్ అండ

**విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం:** రామ్ కో సిమెంట్ కేవలం వ్యాపార పరంగానే కాకుండా భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని సంస్థ సీనియర్ ఆఫీసర్ బి నాగరాజు తెలిపారు.ఇబ్రహీంపట్నంలో రామ్ కో సూపర్ క్రీటీ నూతన టెక్నాలజీ సిమెంట్ పై భవన నిర్మాణ కార్మికులకు శివాని ట్రేడర్స్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రామ్ కో సిమెంట్స్ వారి ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్, చదువులో ప్రతిభ కనబరిచిన వారి పిల్లలకు ఉన్నత చదువులకు తోడ్పాటు, అదేవిధంగా ఉన్నత చదువులు చదివిన వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.వారి ఆరోగ్య పరిరక్షణకు క్యాంపులు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం రామ్ కో సిమెంట్ డీలర్ శివానీ ట్రేడర్స్ అధినేత యక్కల శివ మాట్లాడుతూ నూతన టె మన్నిక కు, దృఢత్వానికి రామ్ కో సూపర్ క్రీటీ సిమెంట్ ఉపయోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామ్ కో సిమెంట్స్ టెక్నికల్ మేనేజర్ జి రవి, టెక్నికల్ ఇంజనీర్ సాయికుమార్, యక్కల కళ్యాణ్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బండి

**విశాలాంధ్ర-నందిగామ:** నందిగామ బార్ అసోసియేషన్ నూతన కార్య వర్గయునిగా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి మన్నెం నారా యణరావు మంగళవారం తెలిపారు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులుగా బండి మల్లికార్జునరావు, %జూ% ప్రకాష్, చావా లక్ష్మీ దుర్గ, జాయింట్ సెక్రటరీగా కె ఎస్ రాధాకృష్ణ, నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి నారాయణరావు తెలిపారు, నూతన బార్ సభ్యులను న్యాయ వాదులు అభినందనలు తెలిపారు.

## సీఎం ఆదేశాలతో మహిళ పునర్నియామకం

**విశాలాంధ్ర-తిరువూరు:** స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ప్రతిపాదికన గతంలో పనిచేసిన ఒక మహిళను అధికారులు ఇటీవల అకారణంగా తొలగించగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పునర్నియమించారు. ఈనెల 19న తిరువూరు వచ్చిన ముఖ్యమంత్రి హెలిపాడ్ నుంచి సభా స్థలానికి వెళుతుండగా మార్గమధ్యంలో ప్రియాంక తన గోడును సీఎంకు వివరించారు. వెంటనే ఆమె సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావును ఆదేశించారు. సోమవారం ప్రియాంకను నగర పంచాయతీ మెప్మా విభాగంలో నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో కమిషనర్ బాలకృష్ణ విధుల్లో చేర్చుకున్నారు. సీఎం ఆదేశించిన 24 గంటల్లోపు తనకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు లభించడంతో ప్రియాంక హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.